## సమగ్రశిక్షా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**టిపిటిఎఫ్ నాయకులు**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
గత పదమూడు రోజులుగా సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధానకార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాజోత్ రవీందర్లు డిమాండ్‌చేశారు. పే రివిజన్ కమిషన్ సిఫార్సుల మేరకు కనీస వేతనం చెల్లించడం లేదని, ఉద్యోగ భద్రత లేదని, ఆరోగ్య కార్డుల అమలు లేదని సెలవులు వినియోగించుకోవాలన్నా ఎన్నో ఆంక్షలు, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారిని ఇతర రాష్ట్రాలతో క్రమబద్ధీకరించారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేస్తున్న ఈ పోరాటాన్ని టిపిటిఎఫ్ గుర్తించి, వారికి మద్దతుగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో టిపిటిఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## టిఎస్‌యుటిఎఫ్ వెల్దుర్తి మండల నూతన కమిటీ ఎన్నిక

**వెల్దుర్తి, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
టిఎస్‌యుటిఎఫ్ వెల్దుర్తి మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. టిఎస్‌యుటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, జిల్లా ప్రధానకార్యదర్శి పద్మారావుల ఆధ్వర్యంలో టిఎస్‌యుటిఎఫ్ వెల్దుర్తి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా అక్బర్ అలీ, ప్రధానకార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా ఆనంద్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా అజామ్, కార్యదర్శులుగా మల్లేశం, నాగరాజు, రవి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పద్మారావులు మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన జిల్లా మహాసభలు మెదక్‌లో టిఎన్జీవో భవన్‌లో జరుగుతాయని, ఈమహాసభలకు టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావ రవి, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్రకార్యదర్శి జ్ఞాన మంజరి, రాష్ట్ర కమిటీసభ్యులు ఆకోకిలు హాజరవుతారని తెలియజేశారు. ఉపాధ్యాయులు అందరూ పెద్దసంఖ్యలో హాజరై ఈమహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి రాజీనామా చేయాలి



అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**సిద్ధిపేట ప్రభాతవార్త ప్రతినిధి:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని పాతబస్టాండు అంబేద్కర్‌సర్కిల్‌లో డా॥బి.ఆర్.అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఆయన దిష్టి బొమ్మను దహనంచేశారు. ఈసందర్భంగా అమిత్‌షాకు, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దయెత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డా॥బి.ఆర్.అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దేశప్రజలకు క్షమాపణచెప్పి తనపదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిననాటి నుంచి దళిత, గిరిజనులను పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. రాజ్యసభ సాక్షిగా రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను మంత్రిపదవి నుంచి తొలగించాలన్నారు. అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యాలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాకి అనంద్, పయ్యావుల ఎల్లం, కలీం, లక్ష్మి, బొమ్మల యాదగిరి, వహీద్‌ఖాన్, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాప్రజల ఆర్థికాభివృద్ధికి రుణాలు అందివ్వాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**




సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
జిల్లాప్రజల ఆర్థికాభివృద్ధికి రుణాలు అందివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బిసి లబ్దిదారులకు నిర్దేశిత లక్ష్యం మేరకు స్వయం ఉపాధి రుణాలను సకాలంలో అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన ప్రస్తుతం ఉన్న స్కీంలతో పాటు నూతన స్కీమ్‌ల స్వయం ఉపాధి రుణాలను ప్రాదాన్యతగా తీసుకొని అందించాలన్నారు. వ్యవసాయ,వ్యవసాయేతర, వ్యాపార, ఎంఎస్ఎంఇ రుణాలను అందించాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌డిఎం హరిబాబు, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్య, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి గణేష్, నాబార్డు ఎజిఎం నిఖిల్, ఆర్‌సెటీ డైరెక్టర్ రాజలింగం, వివిధ బ్యాంకుల ఆర్‌ఎంలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవనం ప్రారంభానికి సిద్ధంచేయాలి



కోర్టు ప్రారంభోత్సవ పనులను పరిశీలిస్తున్న జడ్జ్ సాయి రమాదేవి

**చేర్యాల, డిసెంబరు 19, ప్రభాతవార్త :**
చేర్యాల పట్టణంలో త్వరలో ఏర్పాటు కాబోతున్న జూనియర్ సివిల్ (సెషన్)కోర్టు భవనం ప్రారంభానికి కావాల్సిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లాజడ్జ్ సాయి రమాదేవి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లాకలెక్టర్ ఎం.మనుచౌదరితో కలిసి జడ్జ్ ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భవనానికి వచ్చే మార్గంలో, కోర్టు ఆవరణలో అన్నిరకాల వసతులు కల్పించాలని అధికారులకు తెలిపారు. భవనం లోపల కూడా ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉండకుండా పూర్తి చేయాలన్నారు. ప్రారంభానికి భారీ బందోబస్తు ఏర్పాటుచేయాలని హుస్నాబాద్ ఎసిపి సతీష్‌కు తెలిపారు. వారి వెంట జిల్లా ఆర్డీవో సదానందం, డిఎల్పీవో మల్లికార్జున్, చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ఎంపిడివో మహమ్మూద్ అలీ, చేర్యాల న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి రాజీనామా చేయాలి

**జగదేవ్‌పూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ యువ నాయకుడు మచ్చ గణేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల కేంద్ర మంత్రి అయిన వ్యక్తి అంబేద్కర్ పెట్టిన బిక్ష వల్లే ఈ రోజు ఆ హోదాలో ఉన్నారని, ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ గురించి అలా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ రోజు చదువు, రాజకీయాల్లో ఎంతో ఉపయోగపడుతుందని, బిసి, ఎస్సీ, ఎస్టీల గురించి రాజ్యాంగంలో రాయకుంటే ఈ రోజు కులవృత్తులకే పరిమితమై వివిధ స్థాయిల్లో ఉండేవారు కాదని అన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### 22న మెదక్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం మెదక్ పట్టణంలో ఈనెల 22వ తేదీన రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటనలో భాగంగా మెదక్ కేథడ్రల్ చర్చి సందర్శన, కొల్చారం మండల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థినులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాహసీల్దార్ లక్ష్మణ్ బాబు, చర్చి ప్రెసిడెంట్ శాంతయ్య, సెక్రెటరీ బోనిలతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సమావేశం ఏర్పాటుచేశారు. రూట్‌మ్యాప్, పార్కింగ్, చర్చి ఆవరణలో ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చి నిర్వాహకులు, అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ కేథడ్రల్ చర్చి ఈనెల 25వ తేదీన వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో తాకిడి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈనెల 22వ తేదీన గవర్నర్ చర్చి సందర్శనానంతరం కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో ఏర్పాట్లలో లోటుపాట్లు జరగకుండా చూడాలన్నారు.

### విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు



వంటశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్...**

**కొల్చారం, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారంగ్రామంలోని తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణ, విద్యార్థుల మెనూ, డైనింగ్‌హాల్, డార్మెంటరీ, స్టోర్‌రూమ్ సంబంధిత వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ విద్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులకు కలిగించి ఉత్తమ విద్యా బోధన అందించాలని, నూతన మెనూ సక్రమంగా అమలు చేయాలని, మెనూ తయారుచేసే విధానంలో నైపుణ్యత సంపాదించుకునేలా వంట మాస్టర్లకు అవగాహన అవసరమని చెప్పారు. వంటవండడం, వడ్డించడం అనే విధానాలలో మార్పులు కనపడాలన్నారు. మెనూ అమలుపరిచే విషయంలో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జోగిపేట ఆసుపత్రిలో డెలివరీలతోపాటు సాధారణ శస్త్రచికిత్సలు

**ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య**



వైద్యసేవల గూర్చి వివరిస్తున్న ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య

**జోగిపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో రోజురోజుకీ వైద్యసేవలు మెరుగపడుతున్నాయి. ప్రధానంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రిగా దామోదర్ రాజనర్సింహ బాధ్యతలు చేపట్టిన అనంతరం సర్కారు దవాఖానాల్లో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. ముఖ్యంగా జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు మెరుగవటంతో ఈ ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుంది. ఈ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలకు అవసరమైన నిపుణులైన డాక్టర్లు, అవసరమైన ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉండటంతో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి కాకుండా స్థానికంగానే ఆపరేషన్లు చేస్తున్నారు. బుధవారం మోకాలిచిప్పకు డాక్టర్ అనంద్‌నాయక్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఆపరేషన్ చేశారు. ప్రస్తుతం జోగిపేట ఏరియా ఆసుపత్రిలో ప్రతినెలా 70వరకు డెలివరీలు చేస్తున్నామని, ఇందులో మెజార్టీ సంఖ్యలో సాధారణ ప్రసవాలు నిర్వహిస్తున్నామని, తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే సిజరింగ్ చేస్తున్నామని ఆసుపత్రి సూపరిండెంట్ సౌజన్య తెలిపారు. వీటితోపాటు హెర్నియా, హైడ్రోసిల్, అపెండిక్స్, హెమరాయిడ్స్, పైల్స్ తదితర సాధారణ శస్త్రచికిత్సలు జోగిపేటలోనే నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఆర్థోవిభాగంలో మేజర్‌వి కాకుండా చిన్నపాటి సర్జరీలు ఇక్కడే చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్లు నిర్వహించడానికి అవసరమైన సామగ్రితో పాటుగా అనస్తీషియా డాక్టర్లు, సర్జన్లు జోగిపేటలోనే అందుబాటులో ఉండటంతో ఇక్కడే ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జోగిపేట ఆసుపత్రిలో పీడియాట్రిషియన్, జనరల్ సర్జన్లు, గైనకాలజిస్టులు, అనస్తీషియా, ఆర్థో, డెంటల్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఇక్కడిప్రజలు ఈవిషయాల్ని గమనించి తమసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమెవెంట ఆర్‌ఎంవో డాక్టర్ అశోక్, శివశంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, స్వర్ణలత తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన భోజనం అందచేయాలి!



విద్యార్థులతో కలిసి భోజనంచేస్తున్న జిల్లాకలెక్టర్ వల్లూరి క్రాంతి

**జోగిపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాల ల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం కొత్త డైట్ మెనూను అమలు చేస్తుందని, అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. గురువారం జోగిపేటలోని మైనార్టీ బాలికల గురుకులపాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈమేరకు పాఠశాలలో కిచెన్‌ను పరిశీలించి వంటకాలను పరిశీలించారు. కొత్త మెనూ ప్రకారం భోజనంపెడుతున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థినులతో కలిసి ఆమె మధ్యాహ్నభోజనం చేశారు. అనంతరం అందోలులోని ఓ ఫంక్షన్‌హాలులో జోగిపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడి టీచర్లకు అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ యాక్టి విటీస్‌పైన ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి వెళ్లి పరిశీలించారు. అంతకు ముందు మండలపరిధిలోని సంగుపేటలో ఇందిరమ్మ ఇళ్ల కోసం నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ వల్లూరి క్రాంతి పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమేర సర్వే పూర్తయిందని, ఇంకా ఎన్ని ఇళ్లు సర్వేచేయాల్సి ఉందనే వివరాలను ఆమె తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె వెంబడి ఆర్డీవో పాండు, తహసీల్దారు విష్ణుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా లబ్దిదారుల ఎంపిక చేయాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

**చౌటకూరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదా రుల సర్వేను గడువులోగా పూర్తిచేయాలని జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన చౌట కూరులో ఇళ్ల లబ్దిదారుల సర్వే ప్రక్రియను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్దిదారుల ఇంటి స్థితిగతులతో పాటు వారి ఫోటోలను విధిగా నమోదు చేయాలని సూచించారు. ఈనెల 31లోగా ఇళ్ల ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామంలో 890మంది పక్కా ఇళ్ల కొరకు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు 100కు పైగా లబ్దిదారుల పేర్లను యాప్‌లో నమోదుచేశారని, మిగిలినవారి వివరాలను త్వరగా నమోదుచేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సర్వర్ సమస్య మూలంగా నమోదు లో కొంత ఆలస్యం జరుగుతోందని పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. ఇంటికొరకు ధరఖాస్తు చేసుకున్న కాశన్నగారి గంగయ్య ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ పాండు, మండల ప్రత్యేక అధికారి బాలరాజు, ఇంచార్జి తహసీల్దార్ మన్నె కిరణ్‌కుమార్, ఎంపిడిఓ ఆనంద్ మేరీ, ఆర్‌ఐ రాజు, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, ఈజీఎస్ క్షేత్ర సహాయకురాలు అనురాధ, కాంగ్రెస్ నాయకులు కలాలి రామాగౌడ్, వర్కల రమేష్, కైసర్, గౌని కరుణాకర్ పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకుల అరెస్టు

**హత్నూర, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
గురువారం మాలమహానాడు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న హత్నూర మండల నాయకులను గురువారం హత్నూర పోలీసులు అరెస్టు చేసి హత్నూర పోలీస్ స్టేషన్‌కు తరలించారు అరెస్ట్ అయిన వారిలో మాలహక్కుల సాధనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరుపట్ల విట్టల్ మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు మాల మహానాడు హత్నూర మండల అధ్యక్షులు పలంచ రాజీవ్ గాంధీ విష్ణు పద్మారావు మైపాల్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కేంద్ర ప్రభుత్వం కావాలని ఒక కుట్రపూరితంగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలుస్తూ, మాల మాదిగల మధ్య విభజించి పాలించాలని చూస్తున్నారని ఆరోపించారు.

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండ పట్టణంలో నిర్వహించె విద్యా మహాసభలును జయప్రదం చేయాలని కోరుతూ టిఎస్‌యుటిఎఫ్ నాయకులు గురువారం సంగారెడ్డిపట్టణంలోని పలుప్రభుత్వ పాఠశాలన్ని సందర్శించి మహాసభల గోడపత్రికను సంగారెడ్డి మండల విద్యాధికారి ఏ విద్యాసాగర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు బి.కమలాకర్‌రావు, వీణాదరి, జిల్లా కమిటీసభ్యులు ఎం.సుచరిత నాయకులు శ్రీనివాస్, శివకుమార్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాలే మేలు

**-జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి**




మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**వెల్దుర్తి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రించవచ్చని, అలాగే చోరీలను అరికట్టడంలో ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు నేనుసైతం అంటూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా బ్యాంకులు, హోటళ్లు, ఫంక్షన్ హాల్‌లు, దాబాలు, ప్రైవేట్ ఫైనాన్స్, వైన్స్ దుకాణాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, లోపలనే కాకుండా బయట కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే గ్రామంలో అక్రమంగా ఇసుక మట్టిని తరలిస్తున్నారని, బయటకు తరలిస్తే వారి పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వాడకంపై పోలీసులకు ప్రజలు సమాచారం ఇవ్వాలని, మత్తుకు బానిసలైన వారిని కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐ రంగ కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆహారపదార్థాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



విద్యార్థులకు వడ్డించే ఆహారపదార్థాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నగేష్

**కొల్చారం, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు అందించే ఆహారం పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలోకి వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వంటకు ఉపయోగిస్తున్న సామగ్రిని తనిఖీ చేశారు. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం, వంట కోసం ఉపయోగించే పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో వారికి అందుతున్న వసతులను ఆరా తీయడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ గఫార్ మియా, ఆర్‌ఐ ప్రభాకర్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి

**ములుగు, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, సోషల్ మీడియాను అవసరం ఉన్నవరకు మాత్రమే వాడుకోవాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని మంచిగా చదువుకోవాలని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీవిద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై, సైబర్‌నేరాలపై, మత్తుపదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలభద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్యబాధ్యత అన్నారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, ములుగు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆశయాలను సాధించాలని కోరుతూ టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎండి.జావిద్ అలీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోగల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. ఈసందర్భంగా ఎండి.జావిద్ అలీ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల భారతదేశం గత 75 సంవత్సరాలలో అన్నిరంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది అని తెలిపారు.

## ప్రమాదవశాత్తు బంగ్లా పైనుంచి పడి యువకుడి మృతి

**చిన్నకోడూరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తు చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన ఎండి.అజీముద్దీన్(47) గురువారం తెల్లవారు జామున బంగ్లాపై నుంచి పడి మృతిచెందారు. గ్రామస్థులు, కుటుంబీకులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎం.డి.అజీముద్దీన్ గత కొంత కాలం నుంచి జీవనోపాధి కోసం కువైట్ దేశానికి వెళ్లి ఉపాధి పొందుతున్నారు. గురువారం తెల్లవారుజామున కువైట్ దేశం నుంచి చిన్నకోడూరు గ్రామానికి చేరుకున్నారు. ప్రమాదవశాత్తు బంగ్లా పైనుంచి కింద పడడంతో తీవ్ర గాయాలైన బాధితుడిని చికిత్స నిమిత్తం హైదారాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సంగుపల్లిలో సర్వే



సంగుపల్లిలో సర్వే చేస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు సంగుపల్లిలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ సర్వేను పరిశీలించి మాట్లాడారు. ఇల్లులేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిని నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రజా పాలనలో భాగంగా రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ ఇంచార్జ్ అవినాష్, సభ్యులు జోగిని లక్ష్మణ్, మహంకాళి చంద్రయ్య, మన్నె అరుణ్‌కుమార్, గడ్డం శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయండి

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ లేఖ

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు19, ప్రభాతవార్త :** శ్రీరాంసాగర్ వరద కాలువతో పాటు గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని కోరుతూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి గురువారం రోజున లేఖ రాసారు. ఈ సందర్భంగా రాసిన లేఖలో హుస్నాబాద్ మెట్ట ప్రాంత రైతాంగానికి సాగు, త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా సంఘాలను కలుపుకుని పోరాటాలు నిర్వహించి 2007వ సంవత్సంలో శ్రీరాంసాగర్, గౌరవెల్లి, గండిపల్లి, తోటపల్లిరిజర్వాయర్‌లను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు గత ప్రభుత్వాలు పూర్తి పరిహారం అందించకుండా పనులు పూర్తి చేయలేరని ఈప్రాంత చిరకాల వాంచ అయిన ప్రాజెక్టులకు ప్రభుత్వం నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని కోరారు.

## బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో సమస్యలు పరిష్కరించండి



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం

**గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ బాలుర ఎడ్యుకేషన్‌హబ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ మనుచౌదరి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ బాలుర ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కవిత, దేవదాసు, కనకయ్య, ప్రవీణ్‌లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బాలుర, బాలికల ఎడ్యుకేషన్‌హబ్‌లో కనీస వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. వాచ్‌మెన్‌లు లేక మద్యం ప్రియులకు హబ్ అడ్డాగా మారిందని, అంతేకాకుండా ఎడ్యుకేషన్ హబ్‌లో ఉన్న కిటికీలు, బాత్రూమ్‌లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్‌హబ్ కాంపౌండ్‌వాల్ ఎత్తు పెంచాలని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పనిచేయడంలేదని, హబ్‌లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రోజువారి పోలీస్ పెట్రోలింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని వారు కోరారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేసిన కార్పొరేటర్



: సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబరు 19, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైనభారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీకి చెందిన రాకేష్‌రెడ్డి మెరుగైన చికిత్స అందుకునేందుకు గురువారం కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి 16వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ సహకారంతో బాదితుడికి సిఎఆర్‌ఎఫ్ చెక్కును అందచేయడం జరిగిందన్నారు.

## కొరివి కృష్ణస్వామి కి ఘన నివాళులు



కృష్ణస్వామి వర్ధంతిని జరుపుకుంటున్న ముదిరాజ్ నాయకులు

**అల్లాదుర్గం, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 57వ వర్ధంతిని మండల కేంద్రమైన అల్లాదుర్గం, మండలంలోని సీతానగర్, గడిపెద్దాపూర్ తదితర గ్రామాల్లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. కొరివి కృష్ణ స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొరివి కృష్ణ ముదిరాజ్‌ల సంక్షేమానికి చేసిన కృషిని వక్తలు కొనియాడారు.

## వకీల్ సాబ్ వీరేంద్రుడి సేవలు మరువలేనివి

**కేశంపేట డిసెంబరు 19 ప్రభాతవార్త** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, పేరు గాంచిన న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తాంద్ర వీరేందర్ రెడ్డి సేవలు మరువలేనివని పలువురు అన్నారు. దశదిన కార్యక్రమం గురువారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయ కులు ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, న్యాయవాదులు హాజ జరైనారు.

## నిర్వాసితులకు అండగా ఉంటాం :మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

సిద్దిపేట జిల్లాలో నిర్మించిన మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపుకు గురైన నిర్వాసితుల యొక్క సమస్యల పరిష్కారానికి మాజీ శాసనసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను కలిసి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితులకు ఎల్లవేళలా సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈకా ర్యక్రమంలోమల్లన్నసాగర్ నిర్వాసితులు పోచయ్య, రమేష్, కనకయ్య, బాలయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.



కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంను చూపుతున్న చాడ వెంకట్‌రెడ్డి

## డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం:-గజ్వేల్ సిఐ సైదా

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** తరిమేద్దామని, డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని గజ్వేల్ సిఐ సైదా, అదనపు సిఐ ముత్యంరాజులు పేర్కొన్నారు. గురువారం వివిధ కేసులలో ఉన్న నిందితులకు సత్ప్రవర్తన గురించి గజ్వేల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్ల ద్వారా పరిశీలించడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని, ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలిపోతుందన్నారు. కొంత మంది వ్యక్తులు డబ్బు సంపాదన కోసం గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతుందని, ఇలాంటి స్వార్థపరుల చేతుల్లోయువత బలికావద్దని, ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివిస్తున్న తల్లిదండ్రులకు మానసిక వేతనకు గురిచేయవద్దని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని, ఎవరైనా డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు విక్రయించినట్లు సమాచారం తెలిస్తే డయల్ 100 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



నిందితులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సిఐ సైదారాలకు అందిద్దాం

## కెటిఆర్‌పై ఫార్ములా రేసుకేసు బోగస్

### -గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** ఫార్ములా వన్ ఈ రేసు ఫాల్స్ కేసు అని, కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో ప్రతిపక్ష నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని ప్రయత్నం చేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక ఈవెంట్ అయిన ఫార్ములా ఈ రేసు ఈవెంట్‌ను హైద్రాబాద్‌లో నిర్వహించి నగరానికి ప్రపంచ ఖ్యాతిని, ఆ సందర్భంగా పెట్టుబడులను ఆకర్షించే విధంగా అప్పటి ప్రభుత్వం మున్సిపల్ మంత్రిగా ఉన్న కెటిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ కోడి గుడ్డుపై ఈకలు పీకిన చందంగా అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం కెటిఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఫార్ములా ఈ రేసు విషయంలో ఇప్పటికే శాసనసభ నడుస్తుంది కావున శాసనసభలో చర్చించి నిగ్గు తేల్చాలని బిఆర్ఎస్ పార్టీ కోరినప్పటికీ శాసనసభలో చర్చకు అవకాశం ఇవ్వకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, ఎత్తిచూపినందుకు ప్రతిపక్షాలపై కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి వేధించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రజల దృష్టి మళ్ళించేందుకే గత ప్రభుత్వం అవినీతి చేసిందనే నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం నియంత పాలన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తమకు కేసులు, అరెస్టులు, జైళ్లు కొత్త కాదని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

## పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**ఆమనగల్లు, డిసెంబరు 19, ప్రభాతవార్త:** శీతాకాలం దృష్టిలో పెట్టుకుని చలి నుండి వృద్దులకు రక్షణ కల్పించేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన అభయ ఫౌండేషన్ సేవా దృక్పథంతో ఉచితంగా దుప్పట్లు (రగ్గులు) పంపిణి చేసింది. మండల పరిధిలోని సంకటోనిపల్లి, చింతలపల్లి, మంగళపల్లి గ్రామాలలో రాత్రి సమయంలో పర్యటించి రగ్గులు అందజేశారు. ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా సేవా కార్యక్రమాలు చేపట్టామని, పట్టణాలతోపాటు పల్లెలకు సేవలందించాలనే ఆశయంతో ఆమనగల్లు మండల పరిధిలోని పలు గ్రామాల్లో పేద వృద్దులను ఎంపిక చేసి ఉచితంగా రగ్గులు పంపిణి చేసినట్లు అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్ అన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున రగ్గులు వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుంటే నిరుపేదలకు మేలు చేకూరుతుందన్నారు. అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్యము, టెక్నికల్ కోర్సు వంటి సేవలను సమాజానికి అందిస్తున్నట్లు బాలచందర్ తెలిపారు. కాగా చలి తీవ్రతలో రగ్గులు పంపిణి చేయడాన్ని ప్రజలు అభయ ఫౌండేషన్‌ను ప్రశంసలతో కొనియాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మల్లిఖార్జున్, శ్రీనివాస్, రంజాన్, ఆమనగంటి సంజీవ్‌కుమార్, రవి, భగవాన్‌రెడ్డి, రూపం వెంకట్‌రెడ్డి, నాగభూషణం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం : కౌన్సిలర్

**ఆమనగల్లు, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయ కత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పాడుతుందని ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. దేశాభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామ 196వ బూత్ నూతన కమిటీని ఎంపిక చేశారు. కమిటీ ఎన్నికకు కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, 2వ వార్డు కౌన్సిలర్ దుద్దు కృష్ణయాదవ్‌లు హాజరై కమిటీని ఎంపిక చేశారు. ఈమేరకు లక్ష్మణ్, దుద్దు కృష్ణయాదవ్ మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టి దేశ పురోగతికి పాటుపడిందని కొనియాడారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు సాహసోపేతమైన చర్యలు తీసుకుంటుం దన్నారు. మూడుసార్లు ప్రధానమంత్రి పదవి చేపట్టి చరిత్ర సృష్టించిన నరేంద్రమోడీ ప్రభు త్వం అనేక సంస్కరణలకు తెరలేపి దేశంలోని అనేక రంగాలను అభివృద్ధి నోచుకునేలా కృషి చేశాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను బీజేపీ ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు.

### శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించిన సినీ ప్రముఖులు

**తలకొండపల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మాజీ ఎంపీపీ కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీని వాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానో ఉపాధ్యాయులు సి యల్ జంగయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలు సుకున్న సినిమా డైరెక్టర్ అంజి శ్రీనివాస్ సినీ హీరో విశ్వ కార్తికేయన్ నిర్మాత రామాంజనేయులు తదితరులు వెల్జాల గ్రామంలోని శ్రీనివాస్ యాదవ్ ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శించి ఓదార్చారు. అనంతరం జంగయ్య సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించి ఆయనను పరామర్శించారు ఈ కార్యక్రమంలో గోద శ్రీరామ్ యాదవ్, పొద్దుటూరి రాజు, యాదయ్య, చంద్రయ్య గౌడ్, తిరుపతయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన

**తలకొండపల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి అమిత్ షా గారు భారత రాజ్యాంగా నిర్మాత అయిన టువంటి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని కించపరిచే విధం గా మాట్లాడినందుకు తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన తెలిపారు అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి గారు కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి గారు డిసిసి జిల్లా అధ్యక్షులు మరియు ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా గారు తాలూకా సోషల్ మీడియా ఇంచార్జ్ మరియు ఆమనగల్ వ్యవ సాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి అజీమ్ గారు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు గారు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ గౌడ్ గారు చంద్రధన గ్రామ మాజీ ఎంపిటిసి రాములు గారు రాంపూర్ గ్రామం మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య గారు దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం గారు కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ డేవిడ్ గారు కాకి కృష్ణ గారు తుమ్మ నరసింహా గారు యాదగిరి గారు శీను మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### తాంద్రవీరేందర్ రెడ్డి సేవలు మరువలేనివి

**మాజీ మంత్రి పి.శంకర్‌రావు**

**నందిగామ డిసెంబరు 19 ప్రభాతవార్త** బ్రతికినన్నాళ్లు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన మహనీయుడు తాంద్ర వీరేందర్ రెడ్డి అని, ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని మాజీమంత్రి పి శంకర్ రావు అన్నారు. గురువారం కేశంపేట అమ్మాజీ జడ్పిటిసి సభ్యురాలు విశాలశ్రవణ్ రెడ్డి మామ, అడ్వకేట్ వీరేందర్ రెడ్డి ద్వాదశ దినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ చాకలి నరసింహులు, సి.కృష్ణ, టైలర్ కృష్ణ, ఎర్రగారి రమేష్, జాంగారి రాములు, తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### -రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తారా

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జంగం రమేష్‌గౌడ్

**గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** గత బిఆర్ఎస్ పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకోని మీరు లగచర్ల రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తారా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగం రమేష్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా పేదల కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుంటే ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమం కోసం 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలనలో చెరువు, కుంటలు కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలు వెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకొని హైడ్రాను ప్రవేశపెట్టిందన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిర్వాసితులుఅడ్డా కూలీలుగా మారారన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ఎన్నో ఇబ్బందులకు గురైనా వారికి నష్టపరిహారం ఇవ్వకపోవడంలో బిఆర్ఎస్ విఫలమైందన్నారు. భూనిర్వాసితులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని విధాలా ఆదుకుంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అధికారం కోల్పోయాక రైతుల పక్షాన పోరాడుతామని మొసలి కన్నీరు కారుస్తున్నారని, రైతులను అడ్డంపెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.

## పదవీ విరమణ చేసిన బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం



నంద చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్

**గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహించిన నందం చంద్రశేఖర్ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన తర్వాత గురువారం గజ్వేల్ బ్యాంకుకు రావడంతో బ్యాంకు సిబ్బంది ఘనంగా సన్మానించారు. వారితో పాటు పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్‌కుమార్, అత్తెల్లి రాజేశం, దావత్ నాగరాజు, కొత్తపేట కరుణాకర్, పుచ్చకాయల నర్సింలు, ఏడెల్లి మహేందర్, కోట కిషోర్, బొల్లిబొత్తుల నాగరాజు, కప్ప భాస్కర్, గుండు మల్లేశంలు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ నంద చంద్రశేఖర్ తన బాధ్యతలను నిర్వర్తించడంలో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు.

### సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 19,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న ఇం దిమ్మ ఇళ్ల సర్వేను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ గురువారం పరిశీలిం చారు. మండలంలోని ఇంద్రానగర్, చౌదరిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఇం దిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పంచాయితీ కార్యదర్శి పాండురంగంగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేం ద్రంపల్లి రాజు. అంజనేయులు, చంద్రబాబుగౌడ్ పాల్గొన్నారు.

### అక్రమాల అధికారిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 19,(ప్రభాతవార్త):** గ్రామంలోని ప్రజలను మోసం చేస్తు అక్రమాలకు పాల్పడుతున్న పంచాయితీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని జిల్లెడు గ్రామ ప్రజలు గురువారం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శి సమత ఇళ్ల సర్వే చేస్తు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పెర్కొన్నారు. ఆమెపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, గ్రామస్తులు గిరిధర్‌గోపాల్, శశిధర్, ప్రభాకర్, మహేష్, వెంకటేష్, బాలమణి, సునిత, సత్యయ్య, ఎల్లేశ్వర్, బాలయ్య, భరత్‌కుమార్, యాదయ్య, జంగయ్య, మల్లయ్య, శేఖర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఐదు తరగతులకు ఒకే టీచర్

**కొందుర్గు, డిసెంబరు 19 ప్రభాతవార్త** తమ గ్రామ ప్రాథమిక పాఠశాల లో ఐదు తరగతులు ఉండగా పాటలు చెప్పుటకు మాత్రం ఒకే టీచర్ ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. ఒకే టీచర్ ఉన్నందున ఐదు తరగతులకు పాటలు చెప్పలేక పోతు న్నారని, దాంతో విద్యార్థులు నష్టపోతున్నారని తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలస్థాయి అధికారులు స్పందించి వెంటనే డిప్యూషన్ పై మరొక టీచర్ ను, ఒక విద్య వాలింటర్ ను నియమించాలని విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

### సిపిఐ గోడ పత్రిక విడుదల

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 19,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండల కేంద్రంలో గురువారం సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సదర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసినట్లు పెర్కొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, కృష్ణ, లింగం, చిన్నయ్య, వీరేషం, సంగీ, అంజయ్య, చంద్రమ్మ, జంగమ్మ పాల్గొన్నారు.

### నేడు డయల్ యువర్ డీఎం

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 19, ప్రభాతవార్త :** నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనరసప్ప తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఈ కార్యక్ర మం ఉంటుందని ఆయన చెప్పారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్య లను నేరుగా తెలపవచ్చుని.. సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచని ఆయన చెప్పారు. 9959226141 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని తెలిపారు.

### మాలలను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

**నందిగామ డిసెంబరు 18 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హలో మాల చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా హైదరాబాద్ వెళ్తారనే నెపంతో నందిగామ పోలీసులు మాలలను ముందస్తు అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం 5 గంటల కుఇంటి వద్ద పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ కాబడిన వారిలో మాల మహానాడు నాయకులు ఏకుల రవి, పబ్బతి కరుణాకర్, బీస బాలరాజ్, బీస నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

### సిపిఐ ఎం మహాసభలను విజయవంతం చేయండి

**ఆమనగల్లు, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో డిసెంబర్ 22న భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ (ఎం) మొదటి ఏరియా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య అన్నారు. మహాసభలకు కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలు, హక్కుల సాధన కోసం పోరాటాల ఉద్యమంపై అవగాహన కార్యక్రమాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు మహాసభలు దోహదప డుతాయని వివరించారు. కార్యక్రమంలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు గుమ్మడి కుర్మయ్య, పిప్పల శివకుమార్, దుబ్బ చెన్నయ్య, పోచయ్య, పడకల్‌శాఖ కార్యదర్శి జిల్లెల పెంటయ్య తదితరులు ఉన్నారు.

### శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించిన సినీ ప్రముఖులు

**తలకొండపల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మాజీ ఎంపీపీ కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీని వాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానో ఉపాధ్యాయులు సి యల్ జంగయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలు సుకున్న సినిమా డైరెక్టర్ అంజి శ్రీనివాస్ సినీ హీరో విశ్వ కార్తికేయన్ నిర్మాత రామాంజనేయులు తదితరులు వెల్జాల గ్రామంలోని శ్రీనివాస్ యాదవ్ ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శించి ఓదార్చారు. అనంతరం జంగయ్య సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించి ఆయనను పరామర్శించారు

### బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం : కౌన్సిలర్

**ఆమనగల్లు, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయ కత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పాడుతుందని ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. దేశాభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామ 196వ బూత్ నూతన కమిటీని ఎంపిక చేశారు. కమిటీ ఎన్నికకు కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, 2వ వార్డు కౌన్సిలర్ దుద్దు కృష్ణయాదవ్‌లు హాజరై కమిటీని ఎంపిక చేశారు. కార్యక్రమంలో దుద్దు యాదయ్య, కుమ్మరి పాండయ్య, దుద్దు నారాయణ, ఉప్పుల అల్లాజీ, సత్తుబజార్, కడారి బజార్, కుమ్మరి భాస్కర్, కావలి రమేశ్, జంతుక ఐలయ్య, జంతుక రమేశ్, మంది చందు, కటిక ఐలయ్య, పల్లె నరసింహ్మ, మల్లేశ్, పర్వతాలు, హరిదాసు, శ్రీశైలం, అల్లాజీ, మహేందర్, కృష్ణ, రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని తెచ్చిన వ్యక్తి జాన్ విల్సన్

### హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్



మాట్లాడుతున్న హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు19, ప్రభాతవార్త :** మావోయిస్టుల ప్రభావం ఎక్కువ ఉన్న రోజుల్లోనే హుస్నాబాద్ ప్రాంతంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని తెచ్చిన గొప్ప వ్యక్తి జాన్ విల్సన్ అని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం ఎస్ఐ జాన్ విల్సన్ 33వ వర్ధంతి కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహం వద్ద జాన్‌విల్సన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బోయిని ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎసిపి సతీష్, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాన్ విల్సన్‌తో పాటు 33 ఏండ్ల క్రితం ఇదే ప్రాంతంలో మావోస్టులు పెట్టిన మందు పాతరలో మరణించిన సిఐ యాదగిరి, 18 మంది సిబ్బందికి నివాళి అర్పించారు. జాన్ విల్సన్ హుస్నాబాద్‌లో కొద్ది కాలమే పని చేసినా ఆయన అవలంభించిన స్నేహపూర్వక విధానాన్ని ఈ ప్రాంత ప్రజలు మరిచిపోలేరని గుర్తు చేశారు. అనంతరం ట్రస్ట్ తరుపున 200ల మంది పేద, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్, ఎస్ఐ తోట మహేష్, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయండి

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ లేఖ

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు19, ప్రభాతవార్త :** శ్రీరాంసాగర్ వరద కాలువతో పాటు గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని కోరుతూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి గురువారం రోజున లేఖ రాసారు. ఈ సందర్భంగా రాసిన లేఖలో హుస్నాబాద్ మెట్ట ప్రాంత రైతాంగానికి సాగు, త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా సంఘాలను కలుపుకుని పోరాటాలు నిర్వహించి 2007వ సంవత్సంలో శ్రీరాంసాగర్, గౌరవెల్లి, గండిపల్లి, తోటపల్లిరిజర్వాయర్‌లను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు గత ప్రభుత్వాలు పూర్తి పరిహారం అందించకుండా పనులు పూర్తి చేయలేరని ఈప్రాంత చిరకాల వాంచ అయిన ప్రాజెక్టులకు ప్రభుత్వం నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని కోరారు.

## హుస్నాబాద్‌లో డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు19, ప్రభాతవార్త :** హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి 23 వరకు ఎస్ఐ జాన్ విల్సన్ స్మారకార్థం, అసోసియేషన్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా హుస్నాబాద్ డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నిర్వహించబోయే పోటీలలో సింగిల్స్, డబుల్స్ అండర్ 15 బాయ్స్, గర్ల్స్, అండర్ 19 బాయ్స్, గల్స్‌కు పోటీలు ఉంటాయని ఎంట్రీ ఫీజు సింగిల్స్‌కి 50, డబుల్స్‌కి 100 చెల్లించాల్సి ఉంటుందని ఆసక్తి గల క్రీడాకారులు 9963202414, 9640510668, 8106906577, 9441925763, 8106906577, 9848369883 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు19, ప్రభాతవార్త :** హుస్నాబాద్ బస్ డిపోలో నేడు అనగా శుక్రవారం రోజున ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. విడుదల చేసిన ప్రకటనలో ఆర్టీసీకి ప్రజల సూచనలు, సలహాలు, ఫిర్యాదుల కోసం 7382852772 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మోర్గి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**నాగల్‌గిద్ద, డిసెంబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోర్గి మోడల్ కళాశాల 560 మంది విద్యార్థులకు గురువారం ఎంఈఓ, కళాశాల ప్రిన్సిపల్‌లు ఎన్ఆర్ఐ జగదీష్, శ్యామ్‌సుందర్, వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో విద్యాసామాగ్రితో పాటుకళ్ళాశాలలోని లైబ్రరీలో అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణకు ముందుకు వచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సువర్ణ, పిఆర్‌టియు మండల అధ్యక్షులు రమేష్, గిరిధర్, నాగబసవ, శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎపిజివిబితో 493 శాఖలు విలీనం

### -4 రోజులు బ్యాంకింగ్ సేవలు నిలిపివేత



విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందచేస్తున్న ఎంఈఓ, ప్రిన్సిపాల్‌లు

**పుల్‌కల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఎపిజివిబి తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌తో 493 శాఖలను విలీనం చేస్తుండటంతో ఈనెల 28వ తారీఖు నుంచి 31వ తేదీ వరకు యుపిఐ, ఎటిఎం, మొబైల్ బ్యాంకింగ్, ఏఈపిఎస్, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌తో సహా బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవని పుల్‌కల్, చౌటకూరు ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్ తెలిపారు. వినియోగదారులు ముందుగాగానే ప్లాన్ చేసుకోవాలని మేనేజర్ సూచించారు.

## రాచన్నస్వామి ఆలయాన్ని దర్శించుకున్న డిఎస్‌పి



రాచన్నస్వామి ఆలయాన్ని దర్శించుకుంటున్న డిఎస్‌పి సిఐలు

**జహీరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** కోహీర్ మండలంలోని బడంపేటలో గల రాచన్నస్వామి ఆలయాన్ని గురువారం డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, జహీరాబాద్ టౌన్ సిఐ శివలింగంలు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న డిఎస్‌పి, సిఐలను ఆలయ మర్యాదలతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా డిఎస్‌పి, సిఐలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి, సిఐలను ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు.

# మాల మహానాడు నేతల ముందస్తు అరెస్టు

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు19, ప్రభాతవార్త :** జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా గురువారం రోజున చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ ప్రాంతం నుండి ముట్టడికి వెల్లకుండా అడ్డుకునేందుకు హుస్నాబాద్ పోలీసులు మండలంలోని మాలపల్లి గ్రామానికి చెందిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన సంఘం నియోజకవర్గ కన్వినర్ ఆరె కిషోర్‌లను ముందస్తు అరెస్టుచేసిహుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వెన్నరాజుమాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణను మానుకోవాలని డిమాండ్ చేశారు.

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మాదిగ గ్లోబస్ సమ్మిట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సి వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తెలపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం వేసిన ఏక్ సభ్య కమిషన్ అభిప్రాయాల సేకరణ విచారణ పూర్తి కాకుండానే ఎలా హామీలు ఇస్తున్నారని ప్రశ్నించారు. అరెస్ట్ అయిన వారిలో మీడియా సెల్ ఇంచార్జీ జాల శ్రీనివాస్. దుండ్ర సుమణ్, సదానందం, కోటేశ్వర్లు, వినోద్‌తో పాటు తదితరులు ఉన్నారు



హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో మాలమహానాడు నాయకులు

# అంబేద్కర్‌ను అవమానించడం సిగ్గుచేటు

**హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు19, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో అవమానించేలా మాట్లాడడం సిగ్గుచేటని న్యాయవాది జేరిపోతుల కిరణ్ అన్నారు. గురువారం రోజున కోర్టు ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోంమంత్రిని వెంటనే కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే మంత్రిగా ఎన్నికైన అమిత్‌షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దికొండ ప్రవీణ్, మణికొండ ఏసుదాస్, యాదయ్య, అరుణ్, తేజతో పాటు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్‌ను అవమానించడం అంటే దేశాన్ని అవమానించినట్టే...

బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ రవిందర్‌గౌడ్...

నిండు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలను బిఎస్‌పి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానించడం అంటే దేశాన్ని అవమానించినట్లే అని స్పష్టం చేశారు. అంబేద్కర్ పెట్టిన బిక్షవల్లనే కేంద్ర మంత్రి అయిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనుచిన వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల రాజు, సుధాకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం...**



మాట్లాడుతున్న న్యాయవాదులు

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం సాయంత్రం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ వాదులు అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిండు పార్లమెంట్‌లో అమిత్‌షా అంబేద్కర్‌ను విమర్శించిన నేపథ్యంలో తతను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బాలరింగ్ ఫెస్టివల్‌లో మధ్యప్రదేశ్‌కు విద్యార్థులు



మధ్యప్రదేశ్‌కు తరలివెళుతున్న పాపన్నపేట విద్యార్థులు

**పాపన్నపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఈ నెల 21, 22వ తారీఖులలో మధ్య ప్రదేశ్‌లోని బోపాల్‌లో కొనసాగనున్న నేషనల్ బాలరింగ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి మండల కేంద్రమైన పాపన్నపేట పాఠశాల నుంచి గురువారం తరలివెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయులు అంజాగౌడ్ నేతృత్వంలో ఉపాధ్యాయులు కృష్ణకాంత్, ఇందిరల ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనంలో బయలెక్కిపోయారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని పాపన్నపేట మండలం విద్యార్థులు ఎంపికై తరలివెళ్లడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు హర్షం వ్యక్తం చేశారు. పాపన్నపేట విద్యార్థులు కార్యక్రమంలో గిరిజన సాంస్కృతిని ప్రతిబింబించే విధంగా ప్రదర్శనలు చేయనున్నట్లు తెలుస్తోంది.

## బాల్య మిత్రుల చేయూత

### -నిజమైన స్నేహానికి నిర్వచనం



మిత్రురాలికి ఆర్థిక సహాయం చేస్తున్న మిత్రులు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 19 (ప్రభాతవార్త):** అధైర్యపడొద్దు అండగా ఉంటాము అంటూ చిన్ననాటి స్నేహితుల సహాయం అందించి నిజమైన స్నేహానికి నిర్వచనంగా నిలిచారు. గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి మిత్రురాలు బాల్‌లక్ష్మి భర్త అప్పులబాధతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదితెలుసుకున్న స్నేహితులు చలించిపోయి స్నేహితురాలుకు సహాయం అందించాలని తలిచారు. రూ. 50వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు ఆ కుటుంబానికి అందించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ చిన్నవయసులోనే ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని, బతికుండి పోరాటం చేయాలన్నారు. బాల్‌లక్ష్మికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని, ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీలత, రాజేశ్వరి, జ్యోతి, భార్గవి, భవాని, సత్యలక్ష్మి, తాడెం కనకయ్య, పొట్ట స్వామి రాజు, సత్యనారాయణ, యూనిస్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ఇందిరమ్మ ఇళ్లు సర్వే నిర్వహిస్తున్న అధికారులు

**కంగ్టి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుపేదల కొరకు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇళ్లు లేని వారికి గుర్తించి ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తుంది. గురువారం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండా, నాగూర్‌లో అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్తయ్య మాట్లాడుతూ సర్వే సమయంలో గ్రామస్థులు ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. పూర్తి సమాచారం కొరకు ప్రజలు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవార్ రాజు, ఆనంద్‌లు అధికారుల వెంట ఉన్నారు. అమీత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

## గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమాసాహెబ్

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు19, ప్రభాతవార్త** పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా కలిసి వేశాయని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమా సాహెబ్ అన్నారు. గురువారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో అమిత్‌షా అంబేద్కర్, అంబేద్కర్ అని తలచే కంటే దేవుళ్లను తలిస్తే స్వర్గానికి పోతారంటూ వ్యాఖ్యానించడం పట్ల దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినేలా ఉన్నాయని అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన అమిషాను వెంటనే మంత్రి పథవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్‌షాను బర్తరఫ్ చేయకుంటే రేపటి నుండి దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చెపడతామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు19, ప్రభాతవార్త** గత ఖరీఫ్ సీజన్‌లో పంటల నమోదులో నిర్లక్ష్యం వహించి రైతుల నష్టానికి కారనమైన వ్యవసాయ శాఖ ఏవో, ఏఈవోలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ గుగులోతు శివరాజ్ డిమాండ్ చేశారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్ పంటల నమోదులో వ్యవసాయ అధికారులు గ్రామ పంచాయతీలలో, రైతువేదికల్లో కూర్చుని రైతు వేసిన పంటల వివరాలు తెలుసుకోకుండా తమ ఇష్టం వచ్చినట్లు నమోదు చేసుకున్నారని తద్వార పత్తి రైతులు సిసిఐలో పత్తి మద్దతు ధరకు అమ్ముకోలేకపోతున్నారని దీనిని ఆసరాగా చేసుకున్న మిల్లర్లు రైతుల నుండి పత్తి రూ 1వేయి నుండి 2వేల వరకు తక్కువ కొనుగోలు చేస్తూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల నష్టానికి కారణమైన అధికారుపై ప్రభుత్వం, జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో కలసి వ్యవసాయ అధికారుల కార్యాలయాను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# సిద్ధాపూర్‌లో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**ఝరాసంగం, డిసెంబరు 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామ శివారులోని రోడ్డు పక్కనే ఉన్న వైకుంఠధామం ఎదురుగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెనే చేయకపోవడంతో అటుగా వెళ్లే ప్రజలు, మూగజీవాలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకితే షాక్‌కు గురయ్యే ఆస్కారం మెండుగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన దిమ్మె పగుళ్లు బారడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. దిమ్మె కూలిపోతే ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయి విద్యుత్ తీగలు తెగిపోయి ఆ సమయంలో అటుగా వచ్చిన మనుషుల, జంతువులపై పడితే వారికి నూరేళ్లు నిండటం ఖాయమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెకు మరమ్మతులు చేయించి కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు సూచిస్తున్నారు.



ప్రమాదకరంగా సిద్దాపూర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దృశ్యం

## ఆలయాభివృద్ధికి మాజీ ఎంపిపి ఉపాధ్యక్షుల చేయూత



ఆలయానికి విరాళం అందచేస్తున్న మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు వీరేందర్

**చౌటకూరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రియాల్ గ్రామలోని శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయాభివృద్ధికి మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు గాజుల వీరేందర్ తన సోదరుడు గాజుల చెన్నయ్యతో కలిసి 1లక్ష 11వేల 11 రూపాయలను విరాళాన్ని ఆలయ కమిటి ఛైర్మన్ భానూరి లక్ష్మయ్యకు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటి డైరెక్టర్లు అంజిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## చెట్లను నరికిన వారితోనే మళ్లీ మొక్కలు నాటించారు 'వార్త ప్రభావం



నరికేసిన చెట్లను తిరిగి వారితో మొక్కలను నాటిస్తున్న దృశ్యం

**టేక్మాల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదిన వార్త దిన పత్రికలో వెలువడిన హరితహారం చెట్లను నరికివేత అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి మండల అధికారులు స్పందించారు. టేక్మాల్ మండల పరిధిలోని చంద్రుతాండ గ్రామ పంచాయితీ వెనక భాగంలో రోడ్డుకు ఇరువైపుల నాటిన చెట్లలనునరికేసిన మొండివృక్షాలు కనిపించిన దృశ్యాలను వార్త కెమారతో బంధించి వార్త పత్రికలో ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. గురువారం ఈ మేరకు సంబంధీత అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు, ఉపాధిహామి ఎపిఓ పొలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం చెట్లను నరికి వారికి నోటీలను జారీ చేశారు. అప్పటికప్పుడు మొక్కలను తెప్పించి వారిచే అక్కడే మొక్కలను నాటించారు. మొక్కలను నాటించడంతో పాటు జరిమాన కూడ విధించడం జరుగుతుందన్నారు.

## పశు పోషణలో జాగ్రత్తలు పాటిస్తే అధిక లాభాలు



పశు పోషణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**టేక్మాల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణలో తగు జాగ్రతలు తీసుకోవాలని మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య గురువారం జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో కాదులూరు గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిభిరంలో అయన మాట్లాడుతూ గేదెల్లో ముర్ర, ఆవుల్లో, సాయి వాల్, గిర్, హెచ్ఎఫ్, జెర్సీ సంకరజాతి వీర్య కణాలు అందుబాటులో ఉన్నాయని ఒక లింగ నిర్ధారణ వీర్యకణాల ధర 675 రూ. సబ్సిడీ వాటా రైతు వాటా 250రూ. ఒక పశువు వరుసగా రెండుసార్లు లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండు సార్లు చెల్లించిన వాటా ధనం 500 తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుందన్నారు. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై రెండో కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే 250 రూపాయలు తిరిగి రైతుకు జమ చేస్తామన్నారు. ఈ శిభిరంలో 29 పశువులకు గర్భస్థ పరీక్షలు 18పశువులకు సాధారణ చికిత్సలు4 పశువులకు కృత్రిమ గర్భధారణ 36 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో టెక్మల్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజు, మునపేట్ పశు వైద్య అధికారి డాక్టర్ నాగార్జున పాటిల్, వేల్పుగొండ పశు వైద్య అధికారి డాక్టర్ సౌమ్య జూనియర్, వెటర్నరీ ఆఫీసర్ హనుమంతు సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ఆనంద్‌కుమార్ కృష్ణ, గోపాల మిత్రులు కేదేవరాజ్, డి. రవీందర్, ఎందీపక్‌కుమార్, గ్రామ సర్పంచ్. పి. యాదయ్య, పాడిరైతులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడులు

### ఉద్యాన శాఖ అధికారి కౌసల్య

**చేర్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడులు పొందవచ్చని మండల ఉద్యానవ శాఖ అధికారి కౌసల్య తెలిపారు. గురువారం మండలంలోని ముస్త్యాల రైతు వేదికలో అయిల్‌పామ్ పంటలపై ఉద్యానవన సబ్సిడీలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల, కొమురవెళ్ళి మండలాల రైతులు పాల్గొన్న సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి కౌసొల్య మాట్లాడుతూ రైతులకు సబ్సిడి కింద ఎకరానికి అంతర పంటల కింద సంవత్సరానికి రూ. 2010 ఇవ్వడం లేదని, డ్రిప్పు ఎస్సీ, ఎస్టీలకు 100శాతం, బీసి జనరల్‌కి ఐదెకరాలపై రైతులకు 80శాతం, ఐదెకరాల లోపు రైతులకు 90శాతం సబ్సిడీతో ప్రస్తుతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఆయిల్ పామ్ మొక్కలకు రూ. 200 ఉండగా, సబ్సిడీతో రైతులు రూ. 20కడితే సరిపోతుందని తెలిపారు. అలాగే అంతర పంటల సాగు లాభాలు అప్లికేషన్ విధానం తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చేర్యాల, కొమురవెళ్ళి మండల వ్యవసాయ శాఖ అధికారులు బోశ్వర్, వెంకట్రావమ్మ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన పాల్గొన్నారు.

## ఎస్‌జిటి హుస్నాబాద్ మండల అధ్యక్షునిగా శివప్రసాద్

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు19, ప్రభాతవార్త :** ఎస్‌జిటి హుస్నాబాద్ మండల అధ్యక్షునిగా జె శివప్రసాద్ ఎన్నికయ్యారు. గురువారం రోజున పట్టణంలోని ఎంఆర్‌సిలో ఎస్‌జిటి యూనియన్ మండల శాఖ ఎన్నికను ఎస్‌జిటియూ రాష్ట్ర కమిటి సభ్యులు కనుకయ్యతో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులుసిద్దయ్య, జిల్లాబాత్యులుబాబులఆధ్వర్యంలో నిర్వ హించారు. నిర్వహించిన ఈ ఎన్నికలలో నూతన మండల అధ్యక్షునిగా శివప్రాద్, ప్రధాన కార్యదర్శిగాకుమారస్వామిలుఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శివప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక్క ఉపాధ్యాయునితో పాటు ప్రత్యేక ప్రధానోపాధ్యాయులను నియమించాలని టీచర్స్ ఎమ్ఎల్‌సిలలో ఎస్‌జిటి ఉపాధ్యాయులకు కూడా ఓటుహక్కుకల్పించాలన్నారు. తమపై నమ్మకంతో తమను అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ అంగన్‌వాడి వేతనాలు చెల్లించాలి

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** మినీ వర్కర్లను మేయిన్ వర్కర్లగా ప్రభుత్వం గుర్తించినా రెండు నెలలు మాత్రమే పూర్తి వేతనాలు చెల్లించి మిగతా నెలలకు వేతనాలు చెల్లించాలని ఏఐటీయుసి జిల్లా నాయకులు చిరంజీవి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఈ ప్రభుత్వం నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడి టీచర్లుగా గుర్తించిన ప్రభుత్వం వారి వేతనాలకు కోత పెట్టడం సరికాదని హెచ్చరించారు. ఇప్పటికైనా మినీ అంగన్‌వాడి టీచర్లకు మేయిన్ వర్కర్‌లుగా వేతనాలు అందించాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని, అసెంబ్లిని ముట్టడిస్తామని చిరంజీవి హెచ్చరించారు.

## సిఎం పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదు



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం రేవంత్‌రెడ్డి యేడాది పాలనలో అవినీతి తప్ప ఎక్కడ అభివృద్ధి దాఖలాలు కనిపించడం లేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బిజెపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాలపై నిందలు వేయడం తప్ప రేవంత్‌రెడ్డి చేసిన ఒక్క మంచి పని లేదన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా అప్పులు తెచ్చుకోవడానికి తెలంగాణలో టాస్క్‌ఫోర్స్ కమిటీ వేయడం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి లక్కీగా సిఎం అయ్యాడని ఆయనకు పరిపాలన చేయడం తెలియదన్నారు. యేడాది కాంగ్రెస్ పాలనలో 50 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. భూములు ఇవ్వనందుకు లగచర్ల రైతులను ఇబ్బందులు పెట్టి వారి చేతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దావుస్‌లో రేవంత్‌రెడ్డి అదానితో చేసుకున్న రూ.1200కోట్ల ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి పరిపాలనపై దృష్టిసారించాలన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, సొప్పదండి విద్యాసాగర్, విభీషన్‌రెడ్డి, నరేష్, గోనె మార్కండేయులు, లక్కిరెడ్డి తిరుమల, ఉమా, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల ఇరుముడుల కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్‌చైర్మన్ గురుస్వామి అశోక్‌గౌడ్

**నర్సాపూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని శివాలయంలో గురువారం అయ్యప్పస్వాముల ఇరుముడుల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి దుర్గప్పగారి అశోక్‌గౌడ్, దేవాగౌడ్, నర్సాగౌడ్‌లతో పాటు అయ్యప్పస్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేసి అయ్యప్ప భజనపాటలతో అందరినీ అలరించారు. ఈ మేరకు శివాలయ ప్రాంగణమంతా అయ్యప్పస్వామి శరణుఘోషతో మారుమ్రోగిపోయింది. 41రోజులుగా దీక్షచేపట్టిన అయ్యప్ప దీక్ష స్వాములు ఈశివాలయంలో ఇరుముడులు ధరించి శబరిమలై క్షేత్రానికి వెళ్ళడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ గురుస్వామి, దేవగౌడ్ గురుస్వామి, నర్సాగౌడ్ స్వామిలతో పాటు అయ్యప్పదీక్ష స్వాములు పాల్గొన్నారు.

## కెటిఆర్‌పై కేసులు వేసిన ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రానికి లాభాలను తీసుకొచ్చిన ఫార్ములా ఈ రేస్ కేసులో అక్రమంగా కేటీఆర్‌పై కేసులు వేసిన ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నామని మెదక్ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో కేటీఆర్, హరీష్ రావుల దాటిని తట్టుకోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పించుకోవడానికి కేటీఆర్‌పై కేసు వేసి భయభ్రాంతులకు గురి చేసి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అడగకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ఫార్ములా ఈ రేసులో రాష్ట్రానికి లాభాలు తీసుకొచ్చిన కేటీఆర్‌పై అక్రమ కేసులు వేసి వేధిస్తే ఈ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. తెలంగాణ కోసం నిరంతరం పోరాటం చేసి ప్రాణ త్యాగానికి సిద్ధపడి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చి ప్రపంచ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని గుర్తించే విధంగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీనీ ఏదో విధంగా అప్రతిష్ట పాలు చేయడానికి చేతగాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే దుర్బుద్ధికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు



ఆయిల్‌ఫామ్ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రాధిక

**జగదేవ్‌పూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి రాధిక అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతులకు ఆయిల్‌ఫామ్ పంట సాగుపై, వరి కొయ్యల కాల్చివేత వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆయిల్‌ఫామ్ పంటసాగు చేస్తే మంచిదిగుబడులు సాధించి పంటసాగులో కూలీల కొరతను అధిగమించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. ఆయిల్‌ఫామ్ పంటసాగుకు తెలంగాణ ప్రభుత్వం రైతులకు రాయితీపై డ్రిప్‌పరికరాలను అందిస్తుందని, అదే విధంగా పంటసాగు చేస్తే ప్రోత్సాహకాన్ని అందిస్తుందన్నారు. రైతులు వరిపంటను పండించిన తర్వాత వరికొయ్యలను కాల్చివేస్తున్నారని, దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, భూమిలోని సారం దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుందన్నారు. వరికొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నితే సేంద్రీయ ఎరువుగామారి కర్బనశాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖాధికారి సువర్ణ, ములుగు డివిజన్ వ్యవసాయ సంచాలకులు అనిల్‌కుమార్, జగదేవ్‌పూర్ మండల వ్యవసా యాధికారి వసంతరావు, వివిధ గ్రామాల రైతులు, క్లస్టర్ ఏఈఓలు ఖలీల్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**మర్కుక్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** నిరుపేదలు అనారోగ్యానికి గురైతే ఆసుపత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన కాశమైన రాములమ్మకు రూ.49వేలు, కొడాలి నరేష్‌కు రూ.11,500 సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాలతో ఆసుపత్రిలో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అమిత్ షా దేశప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, బీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు యోహాన్



మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

**కొల్చారం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** ఏంటి అమిత్ షా.. జాతి గర్వించే యోధుడు అంబేద్కర్ అని, అలాంటి అంబేద్కర్‌ను అవమానిస్తావా అని, అంబేద్కర్‌ను కించపరిచిన అమిత్ షా 24 గంటల్లో ఈ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, బీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు యోహాన్‌లు అన్నారు. గురువారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేటలో గ్రామంలోని మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై దళిత సంఘాల నేతలు నిరసన తెలిపారు. అంబేద్కర్‌ను కించపరిచిన అమిత్ షా బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను నేతలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు పుర్రె ప్రభాకర్, యోహాన్, ఆకుల పెంటయ్యలు మాట్లాడుతూ అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షాను మంత్రిపదవి నుంచి తొలగించాలని, అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, అమిత్ షాపై దేశ ద్రోహం కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎవరికీ, ఏ ఒక్క అస్థిత్వానికి మాత్రమే చెందిన వాడు కాదని, ఆ విషయం మీకు తెలిసినా, మీ వక్రబుద్ధితో పార్లమెంట్‌లో అంబేద్కర్ మీద చేసిన వ్యాఖ్యలను బట్టి మీరు మతవాద భావజాలంతో ఉన్నారని మరోసారి రుజువైందన్నారు. అంబేద్కర్ అంటే అందరివాడు అని, అంబేద్కర్ అంటే సమూల సాంఘిక ప్రక్షాళనవాది అని, అంబేద్కర్ అంటే ప్రతిఘటన యోధుడు అని, అంబేద్కర్ అంటే యథాతథవాదాన్ని కూలదోసిన ఆలోచనకర్త అని, ఈ దేశ సామాజిక పరిస్థితులకు ఇంతవరకు ఎవరూ కల్పించని, ఊహించని ఒక ఆలోచనా దృక్పథాన్ని సృష్టించిన మహోపాధ్యాయుడు మన అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ మౌలిక రాజకీయ నిర్మాణాన్ని చారిత్రక భౌతికవాదంతో విశ్లేషించిన తత్వవేత్త అంబేద్కర్ అని, అన్నీ కలిపి వెరసిన సాంఘిక విప్లవకారుడు అంబేద్కర్ అని, రాత మాత్రమే బతుకుదెరువుగా బతుకుతున్న బడుగువర్గాల బాంధవుడు అంబేద్కర్ అన్నారు. అలాంటి అంబేద్కర్‌ను మీరు ఈ రోజు నిండు పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఈ రోజుకీ మీకు అంబేద్కర్‌పై ఉన్న కోపాన్ని, ద్వేషాన్ని చూపుతున్నారంటే మీరు ఎంతటి మతవాదులో ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికే మీకు కేంద్రప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సీట్లు దక్కకుండా దింపుడు గాలం మీద ఉన్నారని, ఇకనైనా మీ బుద్ధి మార్చుకోకపోతే ఈ దేశ ప్రజలు మీకు రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలని, లేని యెడల ప్రధానికి కూడా అంబేద్కర్ అంటే గౌరవం లేదని ఈ దేశ ప్రజలకు రుజువు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఆకుల పెంటయ్య, సీనియర్ జర్నలిస్టు గామిని జైపాల్, బిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జి. యొహన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్నగారి కృష్ణ, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బంగరిగల్ల దుర్గయ్య, జిల్లా యువసేన నాయకులు, బాబయ్య, ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్, రవి, రమేష్, దళిత నాయకులు గంగరాములు, కె.గంగరాములు, లక్ష్మణ్, బ్యాగరి భూమయ్య, ప్రశాంత్, ఏసు, జాను, నితిన్, ముత్యాలు, మల్లేశం, లకన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఎఎన్ఎంల ఆందోళన



కలెక్టరేట్ ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఎఎన్ఎంలు

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను రాత పరీక్ష లేకుండానే క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వైద్య, ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాటసమితి జిల్లాశాఖ ఆధ్వర్యంలో 48 గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాకలెక్టరేట్ ఎదుట పెద్దయెత్తున్న ఆందోళన చేపట్టారు. ఎఎన్ఎంలు మాట్లాడుతూ 20 యేళ్లుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విభాగాలలో ఎఎన్ఎంలుగా పనిచేస్తున్న తమకు రాతపరీక్ష లేకుండానే క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్‌చేశారు. 20 యేళ్లుగా గ్రామీణప్రాంతాల్లో నిరుపేదలకు వైద్యసేవలు అందిస్తున్న తమను చిన్నచూపు చూడడం సరికాదన్నారు. కరోనాసమయంలో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించామని గుర్తుచేశారు. రాతపరీక్షకు నోటిఫికేషన్ ప్రకటించడం సరికాదని దీంతో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎఎన్ఎంలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఎఎన్ఎంలుగా పనిచేస్తూ వైద్యసేవలు అందిస్తున్న వారిలో వయస్సు పైబడిన వారున్నారని, వారు ప్రస్తుతం పరీక్షరాసే పరిస్థితుల్లో లేరన్నారు. వెంటనే రాతపరీక్ష వాయిదావేసి తమకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లపై చిన్నచూపు చూస్తే పెద్దయెత్తున్న ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్, ఔట్‌సోర్సింగ్ ఎఎన్ఎంలు ఝూనీ, బాలమణి, సునీత, తిరుమల, గిరిజ, ఉమా, బాలమణి, భారతి, లలిత, మంగ, లక్ష్మీ పాల్గొన్నారు.

## క్రీడలతో పిల్లలో క్రమశిక్షణ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** క్రీడల వలన పిల్లలో క్రమశిక్షణ పెరుగుతుందని దీంతో చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు.సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో సిఎం స్పోర్ట్స్ కప్ క్రీడా పోటీలను ఆయన గురువారం ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), నాయకులు బొమ్మల యాదగిరి, కలీం, వహీద్‌ఖాన్, ఎల్లంయాదవ్, అర్షద్, గయాజుద్దీన్, రాజిరెడ్డి, కర్ణాకర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకేంద్రానికి అంబులెన్స్‌ను మంజూరు చేయాలి

-దళిత యువరత్న అవార్డు గ్రహీత ఎనగండ్ల మాజీ ఉప సర్పంచి బాబు



మాట్లాడుతున్న దళితయువరత్న అవార్డు గ్రహీత ఎనగండ్ల మాజీ ఉపసర్పంచి బాబు

**కొల్చారం, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రంగంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి 108 అంబులెన్స్‌ను మంజూరు చేయాలని దళితయువరత్న అవార్డు గ్రహీత ఎనగండ్ల మాజీ ఉపసర్పంచి బాబు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రంగంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో తొమ్మిదిగ్రామాలు ఉన్నాయని, మెదక్-సంగారెడ్డి ప్రధానరహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, 108 అంబులెన్స్ అందుబాటులో లేక గాయాలబారిన పడ్డ వారికి సరైనవైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక్కడిప్రాంత ప్రజలసౌలభ్యం కోసం 108 అంబులెన్స్‌ను మంజూరు చేయాలని కోరారు. కొల్చారం మండలకేంద్రానికి 108 అంబులెన్స్‌ను మంజూరు చేసిన ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, ఎమ్మార్పీఎస్‌నాయకులు యోహాన్ పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష ఉద్యోగుల భారీ ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

**సిద్ధిపేట అర్బన్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిద్దిపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని మెదక్ రోడ్డు గుండా పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. అనంతరం డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిఅందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తానని హామీ ఇచ్చిన ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి యేడాది గడిచిపోతున్న పట్టించుకోవడం లేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్‌కుమార్, కోశాధికారి కరుణాకర్, నాయకులు సురేందర్, కనకరాజు, వరలక్ష్మీ, సావిత్రి, శేఖర్, క్రాంతికుమార్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన హిందూధర్మ జాగృతి మహాసభ



విలేకరులతో మాట్లాడుతున్న సనాతన హిందూధర్మ జాగృతి సేవాసంస్థ స్థాపకులు శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ్‌స్వామీజీ

**అమీన్‌పూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఈ నెల 22వ తేదీన ఆదివారం రోజు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం ప్రాంగణంలో సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ ఏర్పాటు చేస్తున్నట్లు సనాతన హిందూ ధర్మ జాగృతి సేవా సంస్థ స్థాపకులు శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సనాతన హిందూ ధర్మంపై జరుగుతున్న అరాచకాలపై హిందూ బంధువులందరిని జాగృతం చేయడానికి హిందూ ధర్మ జాగృతి మహాసభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి 108 మంది పీఠాధిపతులు హాజరై తమ అమృత వాణిని వినిపిస్తారని, యావత్ ప్రపంచానికి యోగ, జ్ఞానాన్ని పంచిన పతంజలి మహర్షి తపస్సు చేసిన పుణ్యక్షేత్రం కావడంతో ఇక్కడ నుండే హిందూ బంధువులను జాగృతి చేయడానికి కంకణం కట్టుకున్నామని మహాదేవ్ స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి హిందువు ప్రతి కుటుంబం నుంచి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బయోలాజికల్ ఫోరం జిల్లా నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ దృశ్యం

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 19, ప్రభాతవార్త : బయోలాజికల్ ఫోరం జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. సిద్దిపేట జిల్లా జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన టిటిసి భవన్‌లో నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులుగా చామకూర అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కామ సముద్రం, నాగరాజు, కోశాధికారిగా లింగ శ్రీనివాస్, స్టేట్ కౌన్సిలర్స్‌గా శ్రీనివాస్‌రెడ్డి, మాల్లారెడ్డి, మాధవిలతో పాటు ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పొగాకు పంటను పరిశీలించిన ఏవో



పొగాకు పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని కిష్టాసాగర్‌లో చిల్లా రజిత, జీకురు యాదగిరి యాసంగిలో పొగాకు పంట సాగు చేయడంతో పంటను మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగులో తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పొగాకు పంటను సాగు చేయడానికి ఈ ప్రాంత నేలలు ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులు మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు.

## క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులు



క్రీడాపోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన జక్కపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థినులతో ప్రిన్సిపాల్ ఫర్హానా, ఉపాధ్యాయులు

**నర్సాపూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలపరిధిలోని జక్కపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థినులు ఖోఖో క్రీడల్లో తమ ప్రతిభ చూపించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా ఈనెల 18 న మెదక్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో నర్సాపూర్ మండలం జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు దివ్య, ప్రసన్న,బిందుప్రియ, భవ్య,వర్షిత, శ్రీజ, స్పందన, ప్రణతి, సాహితి, అక్షిత, రమ్య సుప్రియ లు ఖోఖో క్రీడా పోటీలో పాల్గొని జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థులను డిసెంబర్ నెలలో 28,29,30తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడంలో పిడి అశోక్ కృషి ఎంతో ఉందన్నారు. ఈ మేరకు మండల స్థాయి ఇన్చార్జిగా ఆఫ్రిన్ ఫాతిమా గ్రామపంచాయతీ సెక్రటరీగా స్రవంతి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫర్హానా తో పాటు పిడి అశోక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## మాలమహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్



పోలీసుల అదుపులో మాలమహానాడు నాయకులు

**గుమ్మడిదల, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటంలో భాగంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న మాలమహానాడు నాయకులను గురువారం ఉదయం గుమ్మడిదల పోలీసులు ముందస్తు అరెస్టుచేశారు. ఈసందర్భంగా మాలమహానాడు సంఘం సభ్యులు నీరుడి రమేష్ మాట్లాడుతూ మాలల హక్కుల కోసం పోరాటం శాంతియుతంగా చేస్తున్నామని, ఇలాంటి ఉద్యమానికి కూడా ప్రభుత్వం సహకరించకపోవడం శోచనీయమని, శాంతియుత పోరాటం చేస్తున్నవారిని ప్రభుత్వం నిరంకుశంగా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగబద్ధమైన వర్గీకరణ కోరుకుంటున్నామని, సుప్రీంకోర్టు ఇచ్చినసూచనలను వెనక్కు తీసుకునేంతవరకు పోరాటం ఆగదని, మాహక్కులు మాకు దొరికేంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు. అరెస్టులతో పోరాటం ఆపలేరని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కమిటీసభ్యులు తేలు నర్సింలు, బేగారి భిక్షపతి, నీరుడి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయం వద్ద బహిరంగ వేలం

**జగదేవ్‌పూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారి జాతరలో విక్రయించే కొబ్బరికాయలు, ఒడిబియ్యం, కొబ్బరి ముక్కల సేకరణ, దుకాణ సముదాయాల నిర్వహణ, రోజువారి పూజ సామాగ్రి తదితర వాటికి సంబంధించి టెండర్ వేలంపాటను ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ శాఖ పరిశీలకుల, టెండర్‌దారుల, ఆలయ రెనోవేషన్ కమిటీ సభ్యుల, గ్రామస్తుల, ఆలయ అర్చకుల, సిబ్బంది సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ రవికుమార్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు సకాలంలో హాజరుకావాలని సూచించారు. వేలంపాటలో పాల్గొనే వారు దేవాలయానికి ఎలాంటి బకాయి ఉండరాదని, నిర్ణయించిన దరావతును కార్యనిర్వహణాధికారి డిడిలను అందజేయాలని అన్నారు.